ప్రజల మాట ప్రగతి బాట

ntnews.com
నమస్తే తెలంగాణ

# మన్యం ప్రజల సంక్షేమం..
# అభ్యున్నతే నా ధ్యేయం

- బీఆర్ఎస్ హయాంలోనే మెరుగైన జీవన ప్రమాణాలు
- నియోజకవర్గ అభివృద్ధికి రూ.30 వేల కోట్లు తెచ్చా..
- 'పులుసుబొంత, మారెళ్లపాడు' పనులకు శ్రీకారం చుట్టా..
- మణుగూరు దవాఖానను 'వంద పడకలు'గా మార్చా..
- నాకెవరూ పోటీలేరు.. ఎన్నికల్లో విజయం నాదే..
- నమస్తే'తో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు

ఆయన మన్యం ప్రజల నుంచి పుట్టిన నేత.. గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతూ పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టించిన లీడర్. ఒకవైపు బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడిగా పార్టీ కార్యకలాపాలను చూసుకుంటూనే మరోవైపు ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేశారు. ఆయన నిబద్ధతను గుర్తించిన గులాబీ సేన అధిపేత కేసీఆర్ ప్రభుత్వ విప్ అనే పదవిని కూడా కట్టబెట్టారు. రేగా కాంతారావు ప్రస్తుతం ఈ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనతో 'నమస్తే' చిట్ చాట్.

**- భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)**



నమస్తే ఇంటర్వ్యూ

**నమస్తే : మీరు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఏయే అభివృద్ధి పనులు చేపట్టారు?**

రేగా: నియోజకవర్గంలో ఐదేళ్లలో రూ.30 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాను. నా హయాంలో బీటీపీఎస్ పనులు పూర్తికావడం ఆనందాన్నిచ్చింది. మణుగూరు ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాను. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి అభివృద్ధి పనులు మొదలు పెట్టి పూర్తి చేశాను. వచ్చే ఎన్నికల్లో గెలిచి మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాను.

**నమస్తే : పంటలకు సాగునీటి కొరత తీర్చేందుకు ఏం కృషి చేశారు?**

రేగా: నా హయాంలో సీతారామ ప్రాజెక్ట్ పనులు వేగవంతమయ్యాయి. సీతమ్మ బరాజ్ ప్రాజెక్ట్ పనులకు అడుగులు పడ్డాయి. పులుసు బొంత ప్రాజెక్ట్ పనులు చేపట్టాం. ప్రాజెక్ట్ పూర్తయితే 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మారెళ్లపాడు ప్రాజెక్టు నిర్మాణానికి రూ.300 కోట్ల నిధులు తెచ్చాను. ప్రాజెక్ట్ పూర్తయితే 30 వేల ఎకరాలు సస్యశ్యామలమవుతాయి.

**నమస్తే : గిరిజనుల అభ్యున్నతికి ఏం చేశారు?**

**రేగా :** గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా నేను రాజకీయాల్లోకి వచ్చాను. వారికి సేవ చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నాను. చరిత్రలో నిలిచిపోయేలా అర్హులైన పోడు రైతులందరికీ పట్టాలు అందించేందుకు కృషి చేశాను. ట్రైకార్ ద్వారా స్వయం ఉపాధి కోసం రుణాలు ఇప్పించాను. పంటలకు త్రీఫేజ్ కరెంట్ అందించేలా చర్యలు తీసుకున్నాను. నియోజకవర్గంలో గిరిజన భవన్ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేశాను. బీఆర్ఎస్ హయాంలోనే గిరిజనుల జీవన ప్రమాణాలు మారాయి.

**నమస్తే : ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తున్నది?**

**రేగా :** ప్రతి గ్రామంలో అద్భుతమైన ఆదరణ లభిస్తున్నది. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, రూ.400కే గ్యాస్ సిలిండర్, నిరుపేద మహిళలకు రూ.3 వేలు, కేసీఆర్ బీమా పథకాలపైనే గ్రామాల్లో చర్చ నడుస్తున్నది. నాకు క్షేత్రస్థాయిలో ప్రజాబలం ఉంది. ప్రజలే నాకు ఓటు వేసి గెలిపించుకుంటారు. అత్యధిక మెజారిటీ కట్టబెడతారు.

**నమస్తే: ప్రత్యర్థుల నుంచి ఎలాంటి పోటీ ఎదుర్కొంటున్నారు?**

**రేగా:** నాకెవరూ పోటీలేదు. వాళ్లవి డబ్బు రాజకీయాలు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థిని ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించినప్పుడు ప్రజలకు ఏమీ చేయలేదు. నియోజవర్గంలో ఎక్కడా అభివృద్ధి పనులు చేపట్టలేదు. అందుకే ప్రజలు ఆయన్ను గత ఎన్నికల్లో ఓడించారు. ఈ ఎన్నికల్లోనూ విజయం నాదే.

**నమస్తే : బీఆర్ఎస్‌కు వలసలు పెరగడానికి కారణం ఏంటనుకుంటున్నారు?**

రేగా : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఇతర పార్టీ నాయకులనూ ఆకర్షిస్తున్నాయి. ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలూ ప్రభుత్వ ఫలాలను అందుకుంటున్నారు. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, ఆసరా, గిరి వికాస్, ట్రైకార్ రుణాలు.. ఇలా ఎన్నో పథకాలు వారికి ఆకట్టుకుంటున్నాయి. అందుకే బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి.


# రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

**టేకులపల్లి ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ**

టేకులపల్లి, నవంబర్ 25: రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారమని ఇల్లెందు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి హరిప్రియానాయక్ స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనన్ని సంక్షేమ పథకులు తెలంగాణలో ఉన్నాయని అన్నారు. అలాంటి కేసీఆర్ వెంటనే రాష్ట్ర ప్రజలందరూ ఉన్నారని స్పష్టం చేశారు. ఆయన సారథ్యంలో సీతారామ ప్రాజెక్టును పూర్తిచేసి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకూ నీళ్లు అందిస్తామని తేల్చిచెప్పారు. టేకులపల్లి మండలంలో శనివారం పర్యటించిన ఆమె.. ప్రేగళ్లపాడు, దుబ్బతండా, పడమటి గుంపు, తెలుగురు, తూర్పుగూడెం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత టేకులపల్లి పంచాయతీ బీ కాలనీతండాకు చెందిన పలు కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరగా వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి వంటి పథకాలు ఎంతో ఆదరణను పొందాయని గుర్తుచేశారు. ఈ సారి కూడా బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరిన్ని పథకాలు అమలవుతాయని అన్నారు. అనంతరం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, సులానగర్, శాంతినగర్, సుక్కలబోడు, హన్మతండా, కోయగూడెం, దంతెల తండా, రావులపాడు, కుంటల, టేకులపల్లి తదితర గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కణితి రమాదేవి, లక్కినేని శ్యామ్‌బాబు, రాధ, వరప్రసాద్‌గౌడ్, బాలునాయక్, రామానాయక్, కిషన్‌నాయక్, సత్యనారాయణ, చంద్రశేఖర్‌రావు, బాలాజీ, బాలునాయక్, శ్రీనివాసరాజు, అప్పారావు, బాలకృష్ణ, రమేశ్, పాపానాయక్, సురేందర్, ఉపేందర్ బాబు, అలియనాయక్, రేణుక, బసవయ్య, భద్రయ్య, పూల్‌సింగ్, శివకృష్ణ, రాజా, కృష్ణ, రవికుమార్, గలక, శ్రీనివాస్, వినోద్, నాగభూషణం, సాయికృష్ణ, రాకేశ్, అభినయ్, కిరణ్, రామకృష్ణ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ




# తనిఖీల్లో పట్టుబడిన రూ.2.58 కోట్ల నగదు విడుదల

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల**

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలైన నాటి నుంచి ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా రూ.2.96 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నామని, జిల్లా గ్రీవాన్స్ కమిటీ పరిశీలన తర్వాత వీటిలో రూ.2.58 కోట్లను విడుదల చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. సీ విజిల్ యాప్ ద్వారా 222 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 2,750 ఫిర్యాదులు వచ్చాయని, వాటన్నింటినీ పరిష్కరించామని తెలిపారు.

**ఈవీఎం గోదాం పరిశీలన..**

కొత్తగూడెం టౌన్, నవంబర్ 25: శాసనసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదాంను పరిశీలించారు. పినపాకకు 68, ఇల్లెందుకు 75, కొత్తగూడెనికి 113, అశ్వారావుపేటకు 30, భద్రాచలానికి 26 చొప్పున.. మొత్తం 312 ఈవీఎంలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈవీఎం కమిషనింగ్‌లో సమస్యల కారణంగా గతంలో ప్రకటించిన వాటి కంటే అదనంగా కొన్నింటిని సమకూర్చామన్నారు.



గోదాము సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల

# ఓటు వేసిన పోలింగ్ సిబ్బంది

కొత్తగూడెం టౌన్, నవంబర్ 25: పోలింగ్ విధులు నిర్వర్తించనున్న 939 మంది సిబ్బంది ఆయా నియోజకవర్గాల కేంద్రాల్లోని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. పినపాక నుంచి 308 మంది, ఇల్లెందు నుంచి 118 మంది, కొత్తగూడెం నుంచి 211 మంది, అశ్వారావుపేట నుంచి 221 మంది, భద్రాచలం నుంచి 81 మంది ఓటు వేశారన్నారు.



ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎన్నికల సిబ్బంది